విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఎమ్మెల్సీగా డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని విశాఖ ఉక్కు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు ఈనెల 13న జరుగు ఎన్నికలలో భాగంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన విభాగం వద్ద గురువారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖస్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాతంత్ర వాదులను మండల కి పంపించడం ద్వారా పేద, మధ్యతరగతి యొక్క గొంతును, కార్మిక వాణిని వినిపిస్తారని అన్నారు, స్టీల్ సిఐటియు యూనియన్ గౌరవ అధ్యక్షులు అయోధ్యరామ్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో భాగస్వామ్యమైన రమాప్రభను గెలుపు విశాఖ పరిరక్షణ ఉద్యమం బలోపేతానికి దోహద పడుతుందని అన్నారు. జీవీఎంసీ 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవ చేస్తున్న రమా ప్రభకు మొదటి ఓటు ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉక్కు కార్మికులకు అభ్యర్థించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ రమాప్రభ గెలుపంటే విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమానికి మద్దతు ఇవ్వడమని పేర్కొన్నారు. ఏఐసిటియు ప్రధాన కార్యదర్శి చిత్రాల సన్యాసిరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు లో ఉన్న పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి ఉద్యమాలకు మద్దతు పలుకుతున్న రమాప్రభను గెలిపించి శాసన మండలికి పంపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఉక్కు కార్మిక సంఘం నాయకులు డి.వి.ఆర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, డిఐటియు నాయకులు సురేష్ కుమార్, సిపిఐ నాయకులు టీ కనకరాజు, ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, రాజ బాబు, వైటి దాస్, ఎం రామారావు డిసిఎస్ వెంకటేశ్వర రావు ఓబిసి అసోసియేషన్ అధ్యక్షులు బి అప్పారావు, నీలకంత రావు కేఎం శ్రీనివాస్ రావు, యూస్ నాయకులు కామేశ్వరరావు అది సంఖ్యల వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండండి

ఆర్వి నగర్ వైద్యాధికారిణి సౌమ్య.



విశాలాంధ్ర - చింతపల్లి : ఫ్లూ వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆర్ వి నగర్ వైద్యాధికారిని కే సౌమ్య అన్నారు. గురువారం చిన్న గడ్డ గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ గడిచిన వారం రోజులుగా వాతావరణ మార్పులతో చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సంబంధ వ్యాధిగ్రస్తులు దగ్గు, జలుబు, తలనొప్పి వంటి వైరల్ జ్వరాలు ప్రభలు తున్నాయని అటువంటి లక్షణాలు ఎవరికైనా సోకితే గ్రామస్థాయిలో ఆశ కార్యకర్త, ఏఎన్ఎంల సహకారంతో సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసువత్రికి వెళ్లి వైద్య సేవలు పొందాలని ఆమె సూచించారు. మన్యంలో మారు తున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గడచిన కొద్దిరోజులుగా ఫ్లూ వైరస్ లక్షణాలు ప్రభలుతున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు తమ సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ వైరస్‌పై ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు వృద్ధులపై ఈ వైరస్ తీవ్ర ప్రభావం చూపుతుందని, కనుక అటువంటి వారి పట్ల కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ సిబ్బందికి తెలియపరచి వారి సహకారంతో వైద్య సేవలు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం దిబ్బ వెంకటరమణమ్మ, ఎం.ఎల్.హెచ్.పి దీప్తి, హెల్త్ అసిస్టెంట్ ఇరిటా చిట్టిబాబు, ఆశా కార్యకర్తలు సరస్వతి, భవాని, అప్పలమ్మ, నీలమ్మ, అచ్చమ్మ పాల్గొన్నారు,

ఆడారి ఆనంద్ కుమార్‌కు అభినందనల వెల్లువ



విశాలాంధ్ర - మార్కాపురం : విశాఖ డైరీ చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ నిబద్ధతను పార్టీ పట్ల విధేయతను గుర్తించి రాష్ట్ర మైక్రో స్మాల్ అండ్ మీడియం డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా గురువారం పారిశ్రామిక ప్రాంత కార్పొరేటర్లు ఆయన క్యాంపు ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వీరి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొన్న కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పరవాడ : గొన్నకళాశాలలో అంతర్జాతీయ మహిళా దనోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంచూరియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.శాంతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎదుగుదలకు కారణమైన వారిని ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలి కాని గర్వానికి, అహంకారానికి పోకూడదని పేర్కొన్నారు. పట్టుదలతో తాము సాదించాలనుకున్నది సాధించి తీరాలన్నారు. సమాజం ఒక మంచి బాటలో నడిచేలా చూసుకోవటం మహిళల యొక్క భాధ్యతని పేర్కొన్నారు. కళాశాల సెక్రెటరీ గొన్న హేమచంద్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఏమీ సాధించలేము అనే భావనతో కాకుండా, తప్పక సాధించగలం అన్న భావనతో ముందడుగు వేయాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ శాంతమ్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.ఎస్.ఎన్ మూర్తి, విభాగాధిపతులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య శిరోమణి రామలక్ష్మి

విశాలాంధ్ర - సింహాచలం : సోములు తన మనసులోని అభిప్రాయాలను స్వేచ్ఛగా... నిక్కచ్చిగా... నిర్భయంగా చెప్పిన అతికొద్ది మంది రచయిత్రులలో కె రామలక్ష్మి ఒకరు. ఏడు తరాల జీవితాలను సినీ సాహిత్య రంగాలను అత్యంత సన్నిహితంగా చూసిన వ్యక్తి ఆమె తెలుగు సాహిత్య సంద్రాన్ని మదించి... ప్రజలకు ఎంతో ప్రియతముడైన రచయిత ఆరుద్రతో జీవితాన్ని పంచుకున్నారు. అలాంటి గొప్ప సాహిత్య శిరోమణి కీర్తిశేషులు రామలక్ష్మి అని శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు కంపర కనకరాజు, మాజీ ఉపాధ్యక్షులు మిద్దె అప్పారావు గౌరవ సలహాదారులు ఎల్లపు రమణారావు, ఆర్గనైజర్ ఎం.వి.ఎస్ శ్రీనివాసరావు మొదలగువారు ఆమె రచనలపై ప్రసంగించిరి.

గొరపల్లిలో టీడీపీ నేతలు ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం రాజకీయ పార్టీలు హెూరాహెూరీగా ప్రచారం సాగిస్తున్నాయి. సాధారణ ఎన్నికలను మించి పట్ట భద్రులను ప్రసన్నం చేసుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. ముఖ్యంగా అధికార వైసిపి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నాయి. తెలుగుదేశం అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కరక దేముడు ఆధ్వర్యంలో గొరపల్లి పంచాయతీలో గురువారం టిడిపి నాయకులు ముమ్మర ప్రచారం సాగించారు. గొరపల్లి, గవర పాలెం, గొల్లల పాలెం, గంగమ్మ పేట గ్రామాలలో పట్ట భద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును చిరంజీవిరావుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారి నుండి హామీ తీసుకున్నారు. క్లస్టర్ ఇంచార్జ్ సుందర్రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్డాది కృష్ణ, యూనిట్ ఇంచార్జ్ గోరపల్లి జయకృష్ణ పాల్గొన్నారు.

సీతం రాజును ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం



విశాలాంధ్ర - పెదబయలు : ఉత్తరాంధ్ర పై పూర్తి అవగాహన కలిగి ఉన్న సీతంరాజు సుధాకర్ ను ఎమ్మెల్సీగా గెలిపించాలని వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు గంప రాయి సూరయ్య కోరారు. గురువారం మండలంలో గల పలు పాఠశాలలో సందర్శించి ఉపాధ్యాయులు పట్ట భద్రులు తమ అమూ ల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వైయస్సార్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అలాగే సికరి పంచాయతీ పన్నెడ చుట్టు పక్కల గ్రామాలలో సందర్శించి పట్టభద్రులకు కరపత్రాలను పంపిణీ చేశారు తమ అమూల్యమైన ఓటు మొదట ప్రాధాన్యత ఓటుగా సీతం రాజు సుధాకర్‌కి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు గంపరాయి సూరయ్య మండల అధ్యక్షులు ఆనందరావు సికరి పంచాయతీ సర్పంచ్ కృష్ణారావు తుచ కొండబాబు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖులు 'విశ్వ'కు అభినందనలు

విశాలాంధ్ర - పాడేరు : ఎస్‌టీసెల్ జోనల్ ఇంచార్జ్ కిముడు శ్రీనివాస ప్రసాద్ నాయుడు కూ పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. అరకు ఎంపి గుడ్డేటి మాధవి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లి పల్లి సుభద్ర విశ్వ ను అభినందనలు తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జిగా ఇటీవల ఎన్నికైన కిముడు శ్రీనివాస్ ప్రసాద్ నాయుడు ను నియమిస్తూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విరితమే!ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం పాడేరు మండల కేంద్రం లోచలపుట్టులో గల అరుకు ఎంపి పార్టీ కార్యాలయంలో కిముడు శ్రీనివాస్ విశ్వప్రసాద్ నాయుడు (విశ్వ)ను విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర తో అరుకు ఎంపీ బొడ్డేటి మాధవి కలిసి పుష్పవృక్షం అందజేసి దుస్సాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆధునిక మహిళే చరిత్రను మార్చుతుంది : ఏఐఎస్ఎఫ్ సదస్సులో వక్తలు

విశాలాంధ్ర - విశాఖ : ఆధునిక మహిళ ప్రపంచ చరిత్ర గమనాన్ని సమూలంగా మార్చుతుందని కామ్రేడ్ వై విజయ్‌కుమార్ మార్క్సిస్టు అధ్యయన కేంద్రం (స్టడీ సర్కిల్) నిర్వాహకులు డాక్టర్ సీఎన్ క్షేత్రపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని జ్కెల్ రోడ్డులో ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విశాఖ జిల్లా మహిళా కన్వీనర్ సీహెచ్ భాగ్యశ్రీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యావంతుల్కెనప్పుడే సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. మహిళల హక్కుల సాధనకు నడుంబిగించి పని చేసిన క్లారా జట్కిన్, మహిళల విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే, వీరనారి ఝాన్సీ లక్ష్మీభాయి, మదర్ థెరిసావంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని పురుషాధిక్య సమాజంలోని రుగ్మతలపై పోరాటం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. పుస్తకం, కలం, అధ్యాపకుల ఉన్నత బోధనల ఆలంబనగా మహిళా అభ్యుదయం దిశగా అడుగులు వేయాలని విద్యార్థినులకు సూచించారు. నేటి పాలకుల మాటల్లోనే మహిళా అభ్యుదయం ఉందని, అది నిజమైన సాధికారత కోసం కాదని పేర్కొన్నారు. సమాజంలో సగ భాగమైన మహిళలు తమ హక్కుల సాధనకు ఐక్యమై పోరు సాగించాలని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మహిళ ఆత్మన్యూనతను వీడినప్పుడు ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యావ్యవస్థలోని లోపాలపైనా పాలకులను విద్యార్థినులు కూడా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హాస్టల్ వార్డెన్ ఎస్.అన్నపూర్ణ, కె.అనిత, జి.ప్రీతి, పెద్దఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర - హుకుంపేట : పశువులకు అంటు వ్యాధులు, గాలికుంటు వ్యాధులు సోకకుండా ఉండే విధంగా పాడి రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.వెంకటస్వామి నాయుడు అన్నారు. గురువారం మండలంలోని కొట్నాపల్లి పంచాయితీ కేంద్రాలతో పాటు మత్యపురం, చక్రిపుట్టు, పందిమెట్టు, పెదగరువు తదితర గ్రామల్లో పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పశువైద్యా బిరం ఏర్పాటు చేసి 1229 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని ఈ నేపథ్యంలో ఆయ గ్రామల్లో పశువ్యాధులు రాకుండా ఉండుటకు ముందస్తుగా తీసుకోవల్సిన జాగ్రత్తలపై స్థానిక గిరి రైతులకు అవగాహన కల్పించారు. డిఏహెచ్ఓ మాట్లాడుతు ఈ వేసవి కాలంలో గ్రామల్లో పశువులకు అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గిరిజన రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువులకు ఎలాంటి వ్యాధి లక్షణాలు కలిగిన వ్యాధులు సోకిన సరే స్థానిక సచివాలయ ఏ హెచ్ ఏలు, వైద్యాధికారులకు ముందస్తు సమాచారం అందించాలని ఆయన సూచించారు. గిరిజన ప్రాంతంలో ఆయా మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామల్లో ఉన్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ కే చరణ్, సచివాలయాల ఏహెచ్ఏలుకే అనోకుబాబు, కే సింహాచలం, ఎం.ప్రేమమల్లి, బి ప్రమీల, ఆర్ బ్యులా, కే లైకోన్, పి.అనిల్ కుమార్, కేచంద్రకళ, జి.పరుశురాం, జి.వాసుదే వయ్య, జి నూకరాజు, బి శైలజ, ఓ.సుజాత, కామరాజు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు వద్ద శిష్యరకం మన అందరి అదృష్టం



విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ బెహరా విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. విజయ చైతన్య అధ్వర్యంలో సుమారు 100 మంది బెహరా విద్యాసంస్థల అధ్యాపకులకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు గంప నాగేశ్వరరావు అధ్యక్షతన తన శిష్యరికంతో ఏడు రోజులపాటు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక తరగతులు పూర్తి అయ్యాయి. బెహరా విద్యాసంస్థల ఎండీ విజయ చైతన్య మట్లాడుతూ గంప నాగేశ్వరరావు లాంటి ప్రముఖ వ్యక్తి మన కాలేజీలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం మన అందరి అదృష్టమని ఇటువంటి వ్యక్తితో మనం ప్రయాణించడం మంచి శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో కొట్యాడ కాలేజి ఎండీ బెహరా విజయ, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఇరోతి సతీష్ కుమార్, ఆకుల ఉదయ్ భాస్కర్, ఆర్, వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, గిరి వర ప్రసాద్, కప్పల ప్రసాద్, విశాఖ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీదర్ పట్నాయక్, బెహరా కాలేజ్ ప్రిన్సిపల్స్ సుకన్య, లీలా ప్రసాద్, ప్రసాద్‌రావు, బెహరా సంజనా, వరలక్ష్మీ, హరి కృష్ణ పాల్గోన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి



విశాలాంధ్ర - యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలంటూ యలమంచిలి, పరిసర ప్రాంత క్రైస్తవ సంఘం వారు గురువారం నాడు తహసీల్దార్ రాణి అమ్మాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా క్రైస్తవులు మరణించి నట్లయితే తమ సాంప్రదాయం ప్రకారం సమాధి చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని,ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు అధికారులను,ప్రజాప్రతినిధులు కలిసి తమ సమస్యను విన్నవించామన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె.బి.కె.పీటర్, ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, రాజు పాల్గొన్నారు.

భవన నిర్మాణ గోతుల్లో మట్టి పడి ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు

తప్పిన ప్రమాదం... విమ్స్ ఆసుపత్రికి తరలింపు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలో ఎంవిపీ కాలనీలో పెను ప్రమాదం తప్పింది. ఓ భవన నిర్మాణం సందర్భంగా పిల్లర్ గోతులు తీస్తుండగా మట్టి చరియలు జారిపోవడంతో గోతుల్లో ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు ఇరుక్కుపోయారు. సకాలంలో అక్కడ ఉన్న వారంతా స్పందించడంతో ప్రాణాపాయంతప్పినప్పటికీ వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే విమ్స్ ఆసుపత్రికి హుటాహుటిన పోలీసులు, స్థానికులు, భవన నిర్మాణంలో ఇతర కూలీలు తరలించారు. కార్మికుల కళ్ళకు, కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. కాంట్రక్టర్, భవన యజమానులు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపణ చేస్తున్నారు. మళ్ళీ మట్టి చర్యలు జారిపడే ప్రమాదం ఉందని చుట్టుపక్కల ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ భవన నిర్మాణ కాంట్రాక్టర్ పట్టించుకోలేదని వారంతా తెలియజేశారు. హుటాహుటిన సహాయక చర్యలు తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ అక్రమాని వెంకట్రావు తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొని ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని బాధ్యత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు..ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



విశాలాంధ్ర బ్యూరో - ఏఎస్ఆర్ జిల్లా : ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లా ఫరిధిలో గల అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 11 మండలాలలో ఈ ఎన్నికకు సంబంధించి 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. 11 మండలాలలో 11 పోలింగ్ కేంద్రాలతో పాటు హుకుంపేట, జి.కే వీధి, పాడేరు, అరకు లలో అదనంగా ఒక్కో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసారు. జిల్లాలో పురుష ఓటర్లు 7861 మంది, మహిళా ఓటర్లు 3661 మంది నమోదు కాగా ముగ్గురు ఇతర ఓటర్లతో కలిపి 11525 ఓటర్లు నమోదు అయ్యారు. జిల్లాలో అత్యధికంగా 1714 మంది హుకుంపేట మండలం నుండి అత్యల్పంగా 440 మంది జి.కే.వీధి మండలం నుండి ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. 12వ తేదీ ఉదయం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నికల సిబ్బందిని, మెటీరియల్ ను సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయటం జరిగింది. అదేవిధంగా 13 వ తేదీ సాయంత్రం పోలింగ్ అనంతర మెటీరియల్ తీసుకోవటానికి కుడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం కు సీల్డ్ బ్యాలెట్ బాక్స్ లు చేరవేసే వరకు తలారిసింగి పాటశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉంచి కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలించటానికి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవటం జరిగింది.

పీడీఎఫ్ అభ్యర్థిని గెలిపిద్దాం..గిరిజన హక్కులను కాపాడుకుందాం

విశాలాంధ్ర - అరకులోయ : ఉత్తరాంధ్ర పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కొరెడ్ల రామప్రభ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి మన హక్కులను కాపాడుకుందాం అని గురువారం అరకులోయ పట్టణ కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి.వి.జయ మాట్లాడుతూ ఎన్నికల్లో అవకాశవాద పార్టీలు వైసిపి,టిడిపి ,బిజెపి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఓడించాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మికుల సమస్యలపై శాసన మండలి సమావేశం సమస్యలపై గొంతు విప్పే పిడిఎఫ్ కు మద్దతు తెలపాలని పట్టభద్రులను ఆమె విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కోరెడ్ల రామప్రభను గెలిపిస్తే గిరిజన హక్కులు, చట్టాలు రక్షించేందుకే పనిచేస్తారని తెలిపారు. గిరిజన డీఎస్సీ, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై హైడ్రోపవర్ ప్రాజెక్టు రద్దుకై ఉద్యమానికి నడుము బిగిస్తారనీ, ఆమె తరఫున హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో గిరిజన మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సన్యాసమ్మ, సిఐటియు మండల కార్యదర్శి జన్మిత్రామ్ మండల నాయకులు కొర్ర మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలి : చోడిపిల్లి

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు కోరారు. ఈమేరకు వెంకటనగరం, రాజానగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పక్కాగా జరగాలి : జేసీ కల్పనా కుమారి



విశాలాంధ్ర - చోడవరం : జిల్లాలో భూముల రీ సర్వే పక్కాగా జరగాలని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. చోడవరం మండలం దాము నాపల్లిలో నిర్వహిస్తున్న రీ సర్వేను గురువారం జె.సి. పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే వలన వచ్చే లాభాలను గూర్చి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎటువంటి పొరబాట్లకు, వివాదాలకు తావివ్వకుండా ఖచ్చితత్వంతో చేయాలన్నారు. అనంతరం ఆమె గ్రామస్తులతో మాట్లాడారు. రీ సర్వేపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు చేస్తున్న రీ సర్వే గురించి అధికారులు రైతులకు గ్రామస్తులకు వివరంగా చెబుతున్నారా లేదా అని రైతాంగాన్ని ప్రశ్నించారు. రీ సర్వే పై రైతాంగం సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం తాహశీల్దారు తిరుమల బాబు, మండల సర్వేయర్ సూర్య ప్రకాష్, గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వర రావు, వీఆర్వో కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతపై సీపీ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మార్చి13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టుభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం విశాఖ నగర పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, ఏ.డీ.సీ.పీ (ఎస్.బి) డీ.గంగాధర్ ఇతర అధికారులతో కలిసి నగరంలో ఏ యూ ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న పొలింగు బూత్ లను సందర్శించి బందోబస్తు చర్యలపై సమీక్ష చేశారు ఈ సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు సిపి తెలియజేశారు. ఎన్నికల కోసం ఉపయోగించే స్ట్రాంగ్ రూములనూ, బ్యాలెట్ బాక్సులను పరిశీలించి, ఓటింగ్, కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు పారదర్శకముగా, ప్రశాంతముగా జరిగేలా పటిష్ఠమైన భద్రతా చర్యలు ఏర్పాటుకు తగిన ఆదేశాలను సంబంధిత అధికారులను సిపి ఆదేశించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - అనకాపల్లి బ్యూరో : ఈ నెల 13వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి గురు వారం పరిశీలించారు. వెబ్ కాస్టింగ్, పేపర్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే ఏఎంఏ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సామాగ్రి పంపిణీకి చేస్తున్న ఏర్పాటులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉదయం ఎన్ని గంటలకు ప్రారంభించాలి ఎన్ని గంటల లోగా పూర్తి చేయాలి, వాహనాల ఏర్పాటు బందోబస్తు మొదలైన వాటిపై సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మధ్యాహ్నం పాల్గొన్నారు. తరువాత జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి నోడల్ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ తగిన సూచనలు చేశారు.

పీడీఎఫ్ అభ్యర్థిని డా.కె.రమాప్రభ గెలుపునకు కృషి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : ఎమ్మెల్సీ బరిలో దిగిన పిడిఎఫ్ అభ్యర్థిని డా.కె.రామప్రభ గెలుపు కోసం ముంచంగిపుట్టు మండలం లో ముమ్మరంగా వాడ వాడల గ్రామంలో విద్య సంస్థల సచివాలయంలో ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది మండలంలో గురువారం బంగారు మెట్ట గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి మొదలుకొని సచివాలయం, కీలగడ ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్కూలు లలో ప్రచారం చేస్తున్న మండల గిరిజన సంఘం నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలనుప్రచారం ముమ్మరంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రామదాసు తదితరులు పాల్గొన్నారు.

దార్లపూడి హైస్కూల్ తనిఖీ చేసిన డిప్యూటీ డీఈఓ



విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను డిప్యూటీ డిఇఓ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం డిప్యూటీ డిఇఓ ప్రేమ్ కుమార్ పాఠశాలలో అందరి ఉపాధ్యాయులు పని తీరుని పరిశీలించారు. 8 వతరగతి విద్యార్థులు కి ఇచ్చిన టాబ్ వినియోగముపై సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని తరగతులు నోట్ బుక్స్ వర్క్ బుక్ కరక్షన్ చెక్ చేసి మరింత ఎఫెక్టివ్ గా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ.ఎస్.ఎన్. మూర్తి, హెచ్ ఎం శాంతి ప్రసూన పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం కోసమే ఫ్యామిలీ ఫిజీషియన్



విశాలాంధ్ర - ఆనందపురం : 104 సిబ్బంది ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడానికి ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పొడుగు పాలెం, కుసలవాడ గ్రామాలలో గురువారం డాక్టర్ సదియా తన సిబ్బందితో ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలపై రకరకాల మందు బిళ్ళలు ఔషధాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె సదియా మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాన్ని అందించడానికి ప్రభుత్వ వైద్య అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని వైద్యులకు ప్రజలు కూడా సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కె.సదియా మెడికల్ ఆఫీసర్, డాక్టర్ స్వరాజ్యం, ఏ పైడిరాజు, బి.కోటేశ్వరరావు లావణ్య, ఆశ వర్కర్లు పద్మావతి, వెంకట్ లక్ష్మి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడుని పరామర్శించిన మాజీ మంత్రి అయ్యన్న



విశాలాంధ్ర - నాతవరం : నాతవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైల రాము నాయుడును గురువారం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసిదేముడు నేతల విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు జీవిరెడ్డి రాజుబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, నాతవరం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శెట్టి నానాజీ, గ్రామ సీనియర్ నాయకులు అప్పిరెడ్డి జోగిబాబు, శెట్టి నాయుడు గ్రామ యువనాయకులు గొల్లు లోవరాజు, ఇటంశెట్టి అప్పలనాయుడు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో న్యాయ అవగాహన సదస్సు



విశాలాంధ్ర - మధురవాడ : భారత ప్రభుత్వన్యాయ మంత్రిత్వ శాఖ, న్యాయ విభాగం, గీతం స్కూల్ ఆఫ్ లా మరియు భోపాల్ లోని న్యాయగంగ ఈ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న న్యాయ అవగాహన సదస్సు గురువారం తేది:09-03-2023న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. ప్రాధిమికంగా పౌరుల తెలుసుకోవలసిన న్యాయ పరమైన అంశాలు, పౌరుల బాధ్యతలపై సమత స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు రవి రెబ్బాప్రగడ ప్రసంగించగా, సైబర్ నేరాలు వాటిని నియంత్రించే చట్టాలపై సిబిఐ విశ్రాంతి ఐపిఎస్ అధికారి వి.వి.లక్ష్మినారాయణ, గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సంర్భంగా న్యాయ అవగాహన పై వివిధ నినాధాలు, సచిత్ర అంశాలతో ఎగ్సిబిషన్‌తో పాటు న్యాయ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. సమకాలీన అంశాలను ఇతివృత్తంగా తీసుకుని విద్యార్థులు ప్రదర్శించిన వీధినాటిక ప్రజలను చైతన్య పరిచేదిగా ఉంది. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెలకవులపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు, వాదోపవాదాలపై న్యాయస్థానంలో వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసరు బి.అనితారావు తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంఛార్జి కార్యదర్శిని మార్చకుంటే సర్పంచ్ పదవికి రాజీనామా

అరట్లకోట సర్పంచ్ అప్పలనర్స

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : పంచాయతీ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న ఇన్‌ఛార్జి కార్యదర్శిని మార్చకుంటే తన సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని మండలంలోని అరట్లకోట గ్రామ దళిత సర్పంచ్ పులగపూరి అప్పలనర్స ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి డి.విజయరాజును మార్చాలంటూ ఇటీవల ఎంపీడీఓ సాంబశివరావుకు, స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖర్ గ్రామ పంచాయతీలో విచారణ నిర్వహించారు. సర్పంచ్, కార్యదర్శులతో విడివిడిగా లేఖలను స్వీకరించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు తెలియ జేస్తానని ఈఓపీఆర్‌డి చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, ఉపసర్పంచ్ తూము వెంకట రమణ స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ 7నెలల క్రితం పంచాయతీ ఇన్‌చార్జిగా విధులు చేపట్టిన విజయరాజు పంచాయతీ అభివృద్ధికి సహకరించడం లేదని తెలిపారు. మద్యం సేవించి విధులకు హాజరవుతున్నారని తెలిపారు. పంచాయతీలో జరిగే విషయాలు తమకు తెలియజేయటం లేదని తెలిపారు. ఏదైనా అడిగితే కేసు పెడతానని బెదిరిస్తున్నారని తెలిపారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబందించి బిల్లులు పెట్టాలంటే లంచం అడుగుతున్నారని తెలిపారు. పంచాయతీ పాలకవర్గాన్ని బూతులు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జి కార్యదర్శిని మార్చి వేరొకరిని నియమించాలని సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, ఉపసర్పంచ్ తూము వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనుకుల శ్రీలక్ష్మి, సగుర్తి అమరావతి, మారెడ్ల లక్ష్మి, వేముల వెంకట్రావు పాల్గొన్నారు.

సీలేరు స్విచ్ యార్డులో కొత్త 33 కెవి బ్రేకర్ ఏర్పాటు

విశాలాంధ్ర - సీలేరు : సీలేరు స్విచ్ యార్డులో కొత్త 33 కెవి బ్రేకర్‌ను అమర్చారు. గతంలో బ్రేకర్ ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు కావడంతో తరచూ సాంకే తికలో లోపాలు తలెత్తేది. ఫలితంగా సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి, గ్రామానికి విద్యుత్ అంతరాయం ఏర్పడు తుంది. వేసవి కాలం ప్రారంభమైన నేపద్యంలో విద్యుత్ వినియోగం కూడా పెరుగుతుందని జెన్‌కో అధికారులు భావించి సీలేరు గ్రామానికి, విద్యుత్ కేంద్రానికి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అత్యాధునిక టెక్నాలజీతో కూడిన 33 కెవి బ్రేకర్‌ను ఈఈ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏడిఈ శ్రీకాంత్‌రెడ్డి పర్యవేక్షణలో జెన్‌కో సిబ్బంది అమర్చారు. ఏపి జెన్‌కో అధికారులు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తొమ్మిది గంటల పాటు ఎల్‌సి అనుమతులు తీసుకొని పనులు చేపట్టారు. ఈ కొత్త బ్రేకర్ ఏర్పాటు వలన సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి సీలేరు గ్రామానికి రాబోయే రోజుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా ఉంటుందని ఏపి జెన్‌కో అధికారులు తెలిపారు. ఓడి యార్డు ఇంజనీర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎంఆర్‌టి ఏడిఈ సత్యనారాయణ, ఏఈఈలు రమేష్, సీతారాములు తదితరులు ఈ పనులను పర్యవేక్షించారు.

టీడీపీ అధికారంలోకి వస్తే..నిర్వాసితులకు న్యాయం

విశాలాంధ్ర - దేవీపట్నం : తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పోలవరం నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చూస్తామని రంపచోడవరం టిడిపి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు మండల టిడిపి అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన రాష్టానికి ఇదేం కర్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు మండలంలో పోలవరం ముంపు గ్రామాల్లో పర్యటించిన ఆమె నిర్వాసితుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాలు ప్యాకేజీలు అందక నిర్వాసితులు పడుతున్న మానసిక ఆందోళనలను బాధితులు ఆమె దృష్టి కి తీసుకెళ్ళారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు జగన్ ఇచ్చిన మాటలు నీటి మూటలు మారాయన్నారు అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసిన ఘనతను జగన్ మూట కట్టుకున్నారన్నారు కల్లబొల్లి మాటలకు కాలం చెల్లే రోజులు ముందున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టా మెహర్ బాబా శివరామ కృష్ణ కొత్తపల్లి అన్నారం తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు నాయకుడు జగన్ తల్లి సీతమ్మ మృతి

విశాలాంధ్ర - సీలేరు : మావోయిస్ట దళ నాయకుడు కాకూరి పండన్న అలియాస్ జగన్ తల్లి కాకూరి సీతమ్మ గురువారం రాత్రి జికేవీధి మండలం కొమ్ములవాడ గ్రామంలో ఇంటి వద్దనే మృతి చెందింది. ఈ విషయాన్ని గ్రామస్తులు సీలేరు ఎస్సై రామకృష్ణకు తెలియజేయగా ఈ విషయాన్ని పైఅధికారులు తెలియజేసి వారి ఆదేశాల మేరకు కొమ్ములవాడ గ్రామం చేరుకుని ఎస్సై రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి వారికి అండగా ఉంటామని చెప్పి కల్పించారు. అనంతరం సీతమ్మ అంత్యక్రియలకు ఏర్పాటు చేసి స్వయంగా సీతమ్మ పాడె వేసి ఎస్సై తన ఔదర్యాన్ని చాటుకున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పాయకరావుపేట : స్థానిక కనొస్సా ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కనోషియన్ డాటర్స్ సోషల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. ఈకార్యక్రమంలో బాలస్వామి, అలెక్సా, తాంకం, శాంతన, వేణి, రాజబాబు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా చిరంజీవిరావును గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గిడుతూరు పంచాయతీలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తరపున గిడుతూరు మాజీ సర్పంచ్, నర్సీపట్నం నియోజకవర్గం బీసీ సెల్ టీడీపీ అధ్యక్షులు ఎస్‌విఎస్.చిన బాబు, మండల టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్.బుచ్చియనాయుడు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఏ.లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ : వి.ఎం.ఆర్.డి.ఏ బాలల ప్రాంగణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సతీమణి టి. నీహారిక, ప్రముఖ వైద్య నిపుణులు కూటికుప్పల సూర్యా రావు, ప్రముఖ గజల్ గాయిని జ్యోతిర్మయి మల్ల, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభ రాణి, సీనియర్ న్యాయ వాధి బి ఎస్ లత , ప్రముఖ వైద్య నిపుణులు సుధ పద్మశ్రీ మాట్లాడుతూ సంపూర్ణ స్త్రీ సాధికారత సాధించాలని ఆకాంక్షించారు. వి.ఎం.ఆర్.డి.ఏ ముఖ్య గణాంక అధికారిని నిర్మలమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన వి.ఎం.ఆర్.డి.ఏ మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేసారు.

రెండు లారీలు ఢీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామంలో ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్నాయి. అనకాపల్లి వైపు వెళుతున్న లారీ నర్సీపట్నం వైపు యాసిడ్ లోడుతో వస్తున్న ట్యాంకర్ ఒక దానికి ఒకటి ఢీకొన్నాయి. దీంతో లారీ నడుపుతున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తి స్వల్పగాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

ఘనంగా కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని తంగుడివల్లి గ్రామంలో కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు ఈఆలయ నిర్మాణం కొరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు పదివేలరూపాయలు పాత్రుని సురేష్ పదిహేనువేల రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం అందచేశారు అనంతరం మాజీ వైస్ ఛాన్సర్ ముర్రు ముత్యాలనాయుడుతోకలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో రెడ్డి సన్యాసినాయుడు జెర్రిపోతుల అప్పారావు జెర్రిపోతుల జగ్గారావు బల్జి అప్పలనాయుడు బల్జి సత్యం జర్రిపోతుల రాజు బల్జి కొండలరావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో తామరం రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 61/3లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మాకవర పాలెం తహశీల్దార్ ఎం.ప్రసాదరావు స్పష్టం చేశారు. సుమారు 10 ఎకరాల భూమిని కొంత మంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఇటీవల ఫిర్యాదు వచ్చిందని, దీనిపై విచారణ జరిపి వీఆర్వో, సిబ్బందితో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించామని చెప్పారు.

19న ఇండియా - ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్

నేడు ఆన్ లైన్‌లో టికెట్లు అమ్మకం

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : భారత్ ఆస్ట్రేలియా 2 వ వన్డే మ్యాచ్ ఈనెల 19న మధ్యాహ్నం 1.30 గంటలకు పీఎం పాలెం వైయస్సార్, ఏ సి ఏ- వీడిసిఏ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ ప్రారంభం కాన ఉందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ ఆర్ గోపీనాథ్ రెడ్డి తెలిపారు. నాలుగేళ్ల తర్వాత వన్డే మ్యాచ్ కు మళ్లీ ఈ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మ్యాచ్ కు నేడు టికెట్లు పేటీఎం ఆన్ లైన్ యాప్ లో అమ్మకాలు జరగనున్నాయి. ఈ నెల 14 న ఆఫ్ లైన్ లో పీఎం పాలెం క్రికెట్ స్టేడియం బి గ్రౌండ్ కౌంటర్ వద్ద, వన్ టౌన్ లో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద, రాజీవ్ గాంధీ క్రీడా ప్రాంగణం లో టికెట్లు లభించినట్లు తెలియజేశారు. రూ.600, 1500, 3000, 6000 ధరలతో టిక్కెట్లు ఉన్నట్లు తెలియజేశారు. మ్యాచ్కు రెండు గంటల ముందు నుంచే క్రీడాభిమానులు స్టేడియంలోకి అనుమతి చేస్తామని తెలియజేశారు. వన్డే క్రికెట్ మ్యాచ్ కోసం ఏర్పాట్లు భద్రత చర్యలు మొదలయ్యాయి. ఎంతగానో ఎదురు చూస్తున్న క్రీడాభిమానులకు వన్డే మ్యాచ్ పండగ వచ్చింది.

ముమ్మరంగా టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని టిడిపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ను గెలిపించాలని మండలంలో తిమ్మాపురం, పెనుగొల్లు తదితర గ్రామాల్లో టిడిపి నాయకులు ఓటర్ల ను ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ, గౌరింట్ల సత్తిబాబు, ప్రగడ తులసి, కర్రి చందు, వంగలపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించండి

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - అనంతగిరి : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కాశీపట్నంలో ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ప్రచారంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరచకపాలన సాగిస్తోందని రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హత లేని వారికి కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ దొంగ ఓట్లు నమోదు చేసుకున్నారని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గెలిపించాలని వైసిపి ప్రభుత్వం యొక్క వైఖరిని ప్రజలకు వివరించి తెలిసేలా ప్రచారంలో తెలియజేయాలని పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లు నమోదు చేయడానికి తవివకుండా చూసుకోవాలని దొంగ ఓట్లు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అలాగే దొంగ ఓట్లు వేసిన వారికి శిక్ష తప్పదు అని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట కాశీపట్నం సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి మాజీ సర్పంచ్ దేముడు స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుష్పానందం టీడీపీ నాయకులు బిడ్డ లక్ష్మణరావు సుందరరావు అంగరయ్య ఎర్రిబాబు దుంబరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై మాజీ ఎమ్మెల్యే అనిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తాను అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై మాజీ ఎమ్మెల్యే, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పాయకరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాను చేసిన ప్రసంగంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని ప్రసంగించగా, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మహిళలు సిద్ధంగా ఉన్నారని అన్నట్లుగా చిత్రీకరించి ప్రచారం చేశారని తెలిపారు. ఫేక్ వీడియోను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెనాయుడు విడుదల చేసినట్టుగా చేశారని తెలిపారు. రాజకీయంగా ఎదుగుతున్న తనకు అడ్డుకోవాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తన మనోభావాలు దెబ్బతిన్నాయని, ఫేక్ వీడియో చేసిన వారిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వంగలపూడి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, చించలపు ప్రదీప్, చిక్కాల శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, జూరెడ్డి ప్రసాద్ విలియం కేరి, చింతకాయల రాంబాబు, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, లెక్కల గోవిందు, కసింకోట సత్తిబాబు, ఏడిద సురేష్, గంపల చినరాజు, మల్లిపెద్ది సతీష్, బోడపాటి శ్రీను, ఎం. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకం శక్తికి ప్రతీక : డా.శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గోపాలపట్నం : స్థానిక ఎన్.ఎస్.టి.ఎల్. ఆడిటోరియలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా లోకం శక్తికి ప్రతీక, ప్రతి ఒక్కరి విజయానికి వెన్నుదన్నుగా నిలవడానికి మరియు వివిధ సామర్థ్యాలలో క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను కనుగొన్నందుకు మహిళలను ప్రశంసించారు. ఎన్ఎస్‌టీఎల్‌లోని మహిళా ఉద్యోగులు కార్యాలయ వేళలకు మించి పనిచేస్తున్నారని కొనియాడారు. బమ్మెర పోతన రచించిన ప్రసిద్ధ తెలుగు పద్యం "అమ్మలగన్న అమ్మ%ళొ%."ని ప్రతి స్త్రీని దుర్గాదేవితో పోల్చుతూ తన ప్రసంగాన్ని ముగించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి ఎస్. శిరీష తన ప్రసంగంలో అర్ధనారీశ్వర తత్వంతో లింగ సమానత్వ భావనను వివరించారు. చిన్నప్పటి నుంచి స్త్రీ రక్షణ కోసం ఉద్దేశించిన పోక్సో చట్టం, వరకట్న నిషేధ చట్టం వంటి పలు చట్టాలను ఆమె వివరంగా వివరించారు. మొబైల్‌లో దిశ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గర్భిణీలకు హెల్త్ చెకప్ తప్పనిసరి : డాక్టర్ డేవిడ్

విశాలాంధ్ర - దేవీపట్నం : ప్రతి నెలా గర్భిణీ స్త్రీలకు నెల నెలా హెల్త్ చెకప్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డేవిడ్ అన్నారు. గురువారం దేవీపట్నం మండలం ఇందుకూరు పేట మంటూరు కాలనీ కొండమొదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ డేవిడ్ డాక్టర్ సరస్వతి నెలవారీ చెకప్‌ల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు చెకప్ లు చేసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పౌష్టికాహారం లోపంతో రక్త హీనత కు గురౌతున్నారని బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఉచితంగా అవసరమైన మందులు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు ఏమైనా అనారోగ్య పరిస్థితులు ఎదురైతే తక్షణమే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నాటు మందులు పసరు వైద్యం వైపు వెళ్ళి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సూరిబాబు హెల్త్ అసిస్టెంట్‌లు నాగార్జున శిరీషా తదితరులు పాల్గొన్నారు.

చత్తీస్ గడ్ లో ఎన్కౌంటర్ భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం

ఆరుగురు మావోయిస్టులకు గాయాలు

ఎస్పీ సునీల్ శర్మ వెల్లడి

విశాలాంధ్ర - చింతూరు : చత్తీస్గడ్ రాష్ట్రంలోని డబ్బా మార్క్ పోలీస్ క్యాంప్ పరిధిలో గురువారం ఉదయం ఎన్కౌంటర్ జరిగింది. సుకుమార్ ఎస్పీ సునీల్ శర్మ పెదనం ప్రకారం డబ్బా మార్క్ పోలీస్ క్యాంప్ నుండి సక్లేర్ అడవి ప్రాంతంలో ఉదయం 7 గంటల నుండి ఏంటి నక్స లైట్ ఆపరేషన్ కోసం 208, ఎస్ టి ఎఫ్ బృందాలు కూంబింగ్ వెళ్లాయని తెలిపారు. ఎస్ టి ఎఫ్ బలగాలకూ ఎదురుపడ్డ మావోయిస్టులకు హోరా హోరీగా కాల్పులు జరిగాయని తెలిపారు. మావోయిస్టుల కాల్పులను పోలీసు దళాలు తిప్పి కొట్టాయని ఈ కాల్పుల్లో సుమారు 5 నుండి 6 మావోయిస్టులు గాయపడినట్లు ఎస్పీ తెలిపారు. గాయపడ్డ మావోయిస్టులు పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనలో పేలుడు పదార్థాలను భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంఘటన స్థలం చుట్టుపక్కల ప్రాంతాల్లో కోబ్రా, ఎస్ టి ఎఫ్, సిఆర్పీఎఫ్ బలగాలు చుట్టుముట్టి సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగుకు సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల, స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురు వారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరో 4 రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసామన్నారు. జిల్లాలో ఎటువంటి సమస్యలు లేవన్నారు. బ్యాలెట్ పేపర్లు పొందడం జరిగిందని, ఇందుకోసం రిసెప్షన్ సెంటర్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 112 పోలింగ్ కేంద్రాలలో జరుగు ఎన్నికలకు 358 బ్యాలట్ బాక్సులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ 84 శాతం పూర్తి అయినట్లు తెలిపారు . జిల్లాలో మొత్తం 840 మంది పోలీస్ సిబ్బంది తో బందోబస్త్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లాకు అవసరమైన బ్యాలెట్ పేపర్లలతో పాటు అదనపు బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి కేంద్రంలో వెబ్ కాస్ట్ తో పాటు ఇతర మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ విధానంపై పి.ఓ,ఏ.పి.ఓ,మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ మరియు స్ట్రాంగ్ రూమ్ లకు పంపేందుకు రవాణా సదుపాయాలను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్యాలెట్ బాక్సులు సీల్ చేసినపుడు, ఓపెన్ చేసే సమయాల్లో వీడియో తప్పనిసరిగా తీయించాలని సి.ఈ.ఓ కలెక్టర్లను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి , ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టంటే ప్రేమలేదు.. చట్టమంటే భయంలేదు

విశాలాంధ్ర - గాజువాక సిటీ : జంధ్యాల పాపయ్యశాస్త్రిగారి పుష్ప విలాపం కాదు గాని దానిని మించిన వృక్ష విలాపం గాజువాకలో జరుగుతున్నది....

ఒక పక్క పర్యావరణ పరిరక్షణ పేరుతో వృక్షో రక్షిత రక్షితః అంటుంటారు.. ఊరూవాడా స్లోగన్స్ ఇస్తుంటారు. అయితే నీతులు చెప్పడానికే.. పాటించడానికి కాదని గాజువాక జివియంసి అధికారులు నిరూపిస్తున్నారు. పట్టణంలో తమ కళ్లెదుటే చెట్లు నరికివేస్తున్నా పట్టించుకోరు. కనీసం చర్యలు తీసుకోరు. గాజువాకలో చాలాకాలంగా ఈ తంతు సాగుతూనే ఉంది. జివియంసి పరిదిలోను, ప్రభుత్వ స్థలాల్లో చెట్లను ఎవరికి ఇష్టమొచ్చినట్టు వారు తొలగిస్తున్నారు. వాణిజ్య సముదాయానికి అడ్డం వచ్చిందని కొందరు, అపార్ట్ మెంట్ వ్యూ కనిపించడం లేదని ఇంకొందరు, విద్యుత్ వైర్లకు చెట్టు కొమ్మలు తగులుతు న్నాయంటూ మరికొందరు.. ఎవరికి వారు చెట్లను నరికివేస్తున్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ కోసం అల్లాడిపోయిన రోజులు మర్చిపోయినట్లున్నారు. తాజాగా గాజువాక బిసీ రోడ్డు రహదారి వెంబడి ఏళ్ల తరబడి పెంచిన వృక్షాలను ప్రైవేటు వాణిజ్య అక్రమ కట్టడాలకు అడ్డొస్తే .. మేం నరికేస్తాం అనే చందాన పూర్తిగా నరికేశారు, దయాల్ నగర్ వద్ద కొత్తగా నిర్మించిన ప్రైవేటు వాణిజ్య సముదాయం (ఇది అక్రమకట్టడమని కొందరి పిర్యాదు) వ్యూ కనిపించడం లేదనే కారణంతో చెట్లను నరికేయడం చూస్తూ కూడా ప్రభుత్వ యంత్రాంగం చెట్లను నరుకుతున్న వారిని కట్టడి చేయడంలో అలసత్వం ప్రదర్శించడం అన్యాయమని. చెట్లను నరికి వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే ఆలోచన కూడా అధికారుల్లో రావడంలేదనీ. సంబంధిత అధికారులు స్పందించడం లేదని. పరిస్థితి ఇలాగే కొనసాగితే పచ్చదనం హరించుకుపోయి, హరితహారం ఆశయం నిర్వీర్యమవుతుందని ప్రకృతి ప్రేమికులు ఆరోపిస్తున్నారు.

నూకాంబిక అమ్మవారి జాతర నిర్వహణకు సమష్టిగా కృషి చేద్దాం

కార్యనిర్వహణాధికారి ఎస్.చంద్రశేఖర్, జిల్లా ఖో ఖో అధ్యక్షులు దాడి జైవీర్, జీవీఎంసీ ఈఈ చిరంజీవి, ఏఈ సుమిత్ర, ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరెంటెంట్ శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, అధికారులు తదిరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర – అనకాపల్లి బ్యూరో: పట్టణంలో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవములు ఈనెల 20 నుంచి ఏప్రిల్ 19 వరకు నెల రోజులు అత్యంత వైభవముగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.చిన్నికృష్ణ అన్నారు. శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డీఎస్పీ మల్ల మహేష్, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత, దేవదాయ శాఖ సహాయ కమిషనర్, బుద్ద మహాలక్ష్మి నాయుడు, ఆలయ సహాయ కమీషనరు,

నేటి నుంచి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు

విశాలాంధ్ర–యలమంచిలి: పట్టణంలో వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు జరగనున్నట్టు చాంపియన్‌షిప్ నిర్వాహక కార్యదర్శి నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. గురువారం మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఆదివారంతో ముగియనున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి 550మంది ఈ పోటీలలో పాల్గొననున్నారన్నారు. యలమంచిలిలో 25 ఏళ్ల క్రితం ప్రారంభమైన తైక్వాండో క్రీడకు సంబంధించి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ పోటీల్లో బంగారు పతకం సాధించిన విజేతలు ఈనెల 29వ తేదీన నుంచి రాజస్థాన్ జైపూర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ములంపాక అచ్చంనాయుడు, అంతర్జాతీయ క్రీడాకారుడు దొరబాబు, తైక్వాండో క్లబ్ అధ్యక్షులు నగిరెడ్డి దొరయ్య పాల్గొన్నారు.

నేతల మధ్య ఐక్యతే పార్టీకి బలం
టీడీపీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర – చింతపల్లి: కార్యకర్తలంతా కలిసే ఉన్నాం, నేతలు కూడా కలిసి వస్తె పార్టీ మరింత బలం పుంజు కోవడం ఖాయమని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. పార్టీ మండల సమావేశం గురువారం కిటుముల పంచాయతీ బౌద గ్రామంలో నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో, నియోజకవర్గస్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ తెదేపా పూర్వవైభవం కోసం నాయకులు సమిష్టిగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో కార్యకర్తలు పార్టీ కోసం పటిష్టంగా సమిష్టిగా పనిచేస్తున్నారన్నారు. మండలంలో పార్టీ పటిష్టంగా ఉందని, రేపు జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలోనే గాక, రాబోవు సార్వత్రిక ఎన్నికలలో కూడా ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ తన సత్తా చూపుతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర – హుకుంపేట: మండలంలోని ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృతంగా ప్రచా రం జరుగుతుంది. వైసీపీ పార్టీ బలపరచిన అభ్యర్థి సీతంరాజు సుధకార్‌ని గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని గూడ, కొంతిలి, గుత్తుల బొడ్డపుట్టు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినాయ్ సందర్శించి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో తాడిపుట్టు పంచాయితీలో, ఎంపిపి కూడా రాజుబాబు ఆధ్వర్యంలో మట్టుజోరు పంచాయితీ, ములి యపుటు సచివాల యంలో కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కే.రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కిలగాడ సింహాచలమమ్మ, సర్పంచ్‌లు సాంభ, మండల కో కన్వీనర్ కే.కోటిబాబు, నాయకులు బెట్టి రవీంద్ర, కొండబాబు, చల్లంగి చంటి శేఖర్, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుని గెలిపించండి

విశాలాంధ్ర – కోటవురట్ల: డిగ్రీ పట్టభద్రులైన మేధావులంతా టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకి ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత కోరారు. నియోజకవర్గం ఎన్నికల పరిశీలకురాలు తంగిరాల సౌమ్యతో కలిసి ఆమె గురువారం కోటవురట్లలో వేపాడ చిరంజీవిరావుకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబాయ్ విద్యాలయం, ప్రభుత్వ హైస్కూల్లో ఉన్న ఉపాధ్యాయులను, సిబ్బందిని కలిసి వారి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు వేచలపు జనార్దన్, ఎంపీటీసీ పివి సూర్యారావు, కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్దం, సుంకర బాబ్జి, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోటి పాల్గొన్నారు.

16 నుంచి నూకాంబిక అమ్మవారి తీర్థం

విశాలాంధ్ర – చింతపల్లి: చిత్రాలగొప్పు, బద్దిమెట్ట. గ్రామాల మధ్యలో కొలువుదీరిన నూకాంబిక అమ్మవారి తీర్థ మహోత్సవం ఈనెల 16 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నామని గొంది పకల గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈనెల 20న అమ్మవారి ఘటాలు, ఉదయం 6 గంటల నుంచి గొందిపాకల గ్రామం నుంచి అమ్మవారి ఆలయం వరకు భారీ బాణాసంచాతో పాటు, తప్పెటగుళ్లతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు ఉంటుందని, రాత్రికి అమ్మవారి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించబడునన్నారు.

సర్వే బృందాలకు సహకరించండి

విశాలాంధ్ర – వి.ఆర్.పురం: పోలవరం ఇరిగేషన్ శాఖ రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు చింతూరు డివిజన్ మండలంలోని జల్లి వారి గూడెం గ్రామంలో ఈనెల 10వ తేదీన నివాస గృహములు ఇతర కట్టడములు విలువ అంచనా కొరకు సర్వే బృందాలు సదరు గ్రామంలో సర్వే నిర్వహిస్తారని తహశీల్దార్ ఎన్.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. సర్వేకి సంబంధించిన

కలెక్టర్, ఎస్పీ చేసిన సహాయం నిష్ప్రయోజనం

విశాలాంధ్ర – పాడేరు: పెదబయలు మండలం ఇంజెరి గిన్నెలకోట పంచాయతీలో గత సంవత్సరం పిడుగు పాటుకి మేకలు, ఆవులు, పెద్ద మొత్తంలో మృతి చెందాయి. ఇంజెరి పంచాయతీ ఒరిస్సా సరిహద్దు జమాదంగి గ్రామంలో ఆవులు, మేకలతో పాటు పశువుల కాపరి కూడా మృతి చెందిన విషయం విదితమే.!ఆ దుర్ఘటనకు స్పందించి పోలీసు శాఖ వారు సింహాచలం దేవస్థానంలో ఉన్న గోవులను సమీకరించి రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత గిరిజన రైతులకు ఆవులను పంపిణి చేశారు. అయితే ఆ..ఆవులు రైతులు ఇంటికి చేరకుండానే మార్గమధ్యంలో మరణించాయి. ప్రభుత్వం, ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ గిరిజన ప్రాంతం యొక్క స్థితి గతులు తెలియకుండా అధికారులు ఏ పథకం పెట్టిన పై విదంగా దుర్వినియోగం జరుగుతాయని ఉదాహరణ కు ఈ చనిపోయిన ఆవులే నిదర్శనం అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకోని పిడుగు కారణంగా నష్ట పోయిన రైతులకు స్థానికంగా దొరికే ఆవులు, మేకలు కొనుగోలు చేసి పంపిణి చేయాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

సమయానికి విశాఖ డెయిరీ పాలు అందక ఇక్కట్లు

విశాలాంధ్ర – హుకుంపేట: మండల కేంద్రంలో విశాఖ డైయిరీ పాలు సమయానికి అందక ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ఇక్కడి ప్రజలు విశాఖ డెయిరీ పాలను మాత్రమే ఉపయోగిస్తుండడంతో ఉదయం 6 నుంచి 9 గంటలు అయినా పాలు రావడం లేదు. అమ్మకపు యజమానులు పాలు ఇంకా రాలేదని చెబుతున్నారని ప్రజల వాపోయారు. పాల వాహనం సమయానికి రాకపోవడంతో మండలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. యాజమాన్యం ఇప్పటికైనా పట్టించుకుని వాహనం సమయానికి వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

భీమిలి ఆర్డీఓ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర – ఆనంద పురం: మండలంలో భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి మండలంలో పలు పంచాయతీలను సందర్శించారు. అందులో భాగంగా శిర్ల పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 260 ఎకరాల అన్ సెటిల్ విలేజ్ భూములు సందర్శించి సర్వేయర్ల పనితీరు ఎంతవరకు వచ్చిందని తహశీల్దార్ రామారావుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తహశీల్దార్ లోకవరపు రామారావు, రెవిన్ ఇన్స్పెక్టర్ మణికంత పాల్గొన్నారు.

ముస్లింల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్న ముస్లింల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్ ఫారూఖీ కోరారు. పోర్టు స్టేడియం సమీపం విద్యుత్ నగర్ వద్ద ఆయన కార్యలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశానికి విశాఖ,అనకాపల్లి,విజయనగరం జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్,టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, ఎంపి ఎం వి వి సత్యనారయణ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కెవి బాబా, ముస్తఫా దేవరకొండ (ఇబ్రహీం) తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభని గెలిపించండి

విశాలాంధ్ర – విశాఖ: ఉద్యమాలకు బాసటగా నిలుస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభని ఉత్తరాంధ్ర శాసన మండలి ఎన్నికల్లో గెలిపించాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. విశాఖ పోర్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎఐటియుసి, సిఐటియు, సిఎఫ్‌టియుఐ, ఐఎన్‌టియుసి, పోర్టు, డిఎల్‌బి, పెన్షనర్ల సంఘాల నాయకులు గురువారం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల అభ్యర్థిగా కోరెడ్ల రమాప్రభకి 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఉద్యోగులు, కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు పోర్టు కార్మిక సంఘాల ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. పిడిఎఫ్ అభ్యర్థులు 2007 నుండి ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్నారని, నీతివంతమైన రాజకీయాలకు ప్రాతినిధ్యం వహిస్తు న్నారని తెలిపారు. వీరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి వేదికగా పనిచేస్తున్నారని తెలిపారు. సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించడానికి, పోరాటాలకు అండగా నిలవడానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అవసరం ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి బి.సిహెచ్. మసేన్, సిఐటియు గౌరవ అధ్యక్షులు పద్మనాభ రాజు, ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మణరావు, సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎస్.కనకారావు, ఐఎన్‌టియుసి అధ్యక్షులు జి.చందు, పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి బి.రామారావు, నాయకులు బి.జగన్, సత్యనారాయణ, రామలింగేశ్వరావు, ఎల్లారావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ప్రజా సంఘాలు బలపర్చిన పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని డాక్టర్ కోరేడ్ల రమాప్రభకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ దీసరి గంగరాజు అన్నారు. మారుమూల పెదకోట, పినకోట, జీనబాడు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థినిగా డాక్టర్ కోరేడ్ల రమప్రభ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక వర్గాల అభ్యున్నతికి పాటు పడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నారు. గ్రాడ్యుయేట్స్ అందరు పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలి ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక వర్గాల తరుపున మన వాణి మన గొంతు వినిపించేలా ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, అనంతగిరి సిపిఎం పార్టీ కార్యదర్శి సోమేల నాగులు, కొర్రా అప్పన్న, నరాజీ సురేష్, దీసరి లక్ష్మణరావు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో అనధికారిక బోర్డులను తొలగించండి

విశాలాంధ్ర బ్యూరో –విశాఖపట్నం: బీచ్ రోడ్డులోని అనధికారిక బోర్డులను తొలగించాలని జీవిఎంసి కమిషనర్ పి.రాజాబాబు పట్టణ ప్రణాళికాధికారిని ఆదేశించారు. గురువారం రెండవ జోన్ లో 8, 9 వార్డుల నందు ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సీత కొండ "వ్యూ" పాయింట్, గుడ్లవాని పాలెం అమ్మవార్ల గుడి ప్రాంగణం, సాగర్ నగర్ బీచ్, ర్యాడిసన్ బ్లూ హోటల్ తదితర బీచ్ ప్రాంతాలలో పర్యటించారు. నగరంలో జి–20 సదస్సు జరగబోతున్న దృష్ట్యా బీచ్ రోడ్డులో వున్న అనధికార బోర్డులు తొలగించాలని, సీతకొండ "వ్యూ" పాయింట్‌ల వద్ద సుందరీకరణ, విద్యుత్ అలంకరణ పనులు, అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, బీచ్ రోడ్డు "వ్యూ" పాయింట్‌ల వద్ద వెండింగ్, పార్కింగ్, ప్లాంటేషన్ పనులు లైటింగ్ పనులు ప్రణాళికా పద్దతిలో ఉండేలా చర్యలు చేపట్టాలని, ర్యాడిసన్ బ్లూ హోటల్ ప్రాంతంలో చెట్లను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయించాలని, సాగర్ నగర్ పరిసర ప్రాంతాలలో సెంటర్ మీడియన్లలో, పారిశుధ్యం, పచ్చదనం, విద్యుత్ దీపాలు ఏర్పాటు తదితర పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జి–20 సందస్సు లైజనింగ్ ఆర్గనైజర్ చక్రవర్తి, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎస్ కిషోర్, డిసిపి పద్మజ పాల్గొన్నారు.

ఇంటర్, పది పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు 15-03-2023 నుండి 29-03-2023 వరకు 78 కేంద్రాల్లో ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు, 10వతరగతి పరీక్షలు 03-04-2023 నుండి 18-04-2023 వరకు 136 కేంద్రాల్లో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించడంతో పాటూ విద్యార్థులు పరీక్షలకు పరిపూర్ణంగా సన్నద్ధమై, ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణం కల్పించాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల కొరకు ఇంటర్మీడియట్‌కు సంబంధించి హెల్ప్ లైన్ నంబర్ 0891-2567561 ను, 10వ తరగతి పరీక్షల కొరకు హెల్ప్ లైన్ నంబర్ 7780453490ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారిణి చంద్రకళ, ఆర్ఐఓ పి.ఉమరాణి, వైద్య, విద్యుత్, మున్సిపల్, రవాణా, ఆర్.టి.సి అధికారులు పాల్గొన్నారు.

నీటిఎద్దడితో రబీ సాగు సాగేనా..?

విశాలాంధ్ర – దేవీపట్నం: వ్యవసాయాన్ని నమ్ముకొన్న రైతన్నలకు సరిపడా సాగు నీరందక వేలాది రూపాయలు వెచ్చించి తడారుతున్న పొలాలను చూసి తల్లడిల్లుతున్నారు. ఏటా రెండు పంటలకు నీరందించే రిజర్వాయర్ నీళ్ళు రాక అక్కడక్కడా మోటార్లు ద్వారా నీరు పోసి పంటలను కాపాడుకునే ప్రయత్నాలు రైతులు చేస్తున్నారు. దేవీపట్నం మండలంలో ఇందు కూరుపేట, శరభవరం, దేవారం పంచాయతీల్లో సుమారు ఇరవై రెండు గ్రామాల్లో ముసురుమిల్లి కాలువ కింద సుమారు ఐదువేల ఎకరాల్లో రైతులు రబీలో వరి సాగుతో పాటు మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారు. రబీ పంటకు ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా నీళ్లు సక్రమంగా అందకపోవడంతో వరి, మొక్కజొన్న మొదలైన పంటలు ఎండిపోతున్నాయి. ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా రబీ పంటకు నీళ్లు వస్తాయని నమ్మకంతో ఈ ఏడాది రైతులు వరి, మొక్కజొన్న, అపరాలు లాంటి పంటలు వేశారు. ముసురుమిల్లి రిజర్వాయర్ నుంచి కాలువలకు నీళ్లు రాక పోవడంతో పంటలకు పెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదా అని రైతులు దిగులు చెందుతున్నారు. మరో పక్క కాలువ నీరు రాకపో వడంతో కరెంటు మీటర్లు పెట్టుకుని బోర్లు ద్వారా నీటిని పంట పొలాలకు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ముసురు మిల్లి ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి సాగునీటి ఎద్దడి నివారించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.

మోదకొండమ్మ అమ్మవారి జాతర తేదీలు ఖరారు

విశాలాంధ్ర – పాడేరు: స్థానిక గిరిజనుల ఇలవేల్పు ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్యదైవం శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మే 14, 15 , 16 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ ఖరారు చేసింది. బుధవారం స్థానిక మోదకొండమ్మ ఆలయ ఆవరణలో శుభ ముహూర్తాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ స్థానిక శాసనసభ్యులు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి అధికారికంగా ప్రకటించారు. ఆధ్యాత్మిక బృందం ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ సాకారంతో 2023 మోదకొండమ్మ ఉత్సవాలను అతి వైభవంగా నిర్వహించాలని తీర్మానించారు. శ్రీ మోదకొండమ్మ అమ్మవారి వార్షిక జాతర(రాష్ట్ర గిరిజన జాతర) 2023 ఉత్సవ కమిటీ అధ్యక్షులు, వర్తన విన్నయ్యా దొర.ప్రధాన కార్యదర్శులు తమర్భ ప్రసాదరావు నాయుడు,నవర మోద కొండబాబు, జాయింట్ సెక్రటరీ యాదగిరి శ్రీనివాసరావు, లకే నాని పాత్రుడు, బొనంగి రమణ, బి ఎస్ ఆర్ రాంబాబు, గబ్బడ సింహ చలం, ఉపాధ్యక్షులు కొట్టగుళ్ళి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు, వంతినిభ రాజుబాబు, బురెడ్డి రాము, కూడి చిట్టిబాబు, కోశాధకారులు దేసిది బాబురావు, పాలసీ బాలన్న, దన్నేటి పలాసి సురేష్, కొట్టగుళ్ళి రామ రావు, కటారి శ్రీనివాసావు నాయుడు, ఆడిటర్లు వెంగడ బలరాం మజ్జి, ఉప్పల వెంకట రత్నం, మాడగల ధర్మారావు, ప్రచార కమిటీ సిహెచ్ వెంకటరమణ, సూర్యారావు, దుర్గారావు, సునీల్ కుమార్, మహేష్, ఆర్గనైజింగ్ కమిటీ చల్లా రామకృష్ణ, కొండాజి తదితరులు ఎన్నుకోబడ్డారు.

కిడ్నీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ప్రపంచవ్యాప్తంగా గణనీయంగా పెరుగుతున్న కిడ్నీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరిలోవ అపోలో ఆసుపత్రి సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ టి.రవిరాజు కోరారు. ఆసుపత్రి సమావేశ మందిరంలో సహచర డాక్టర్లు పిఎస్ వంశీధర్, అనిల్ కుమార్ మహాపాత్ర, చిట్టి నాయుడు సందీప్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మొదటి దశలోనే వ్యాధిని గుర్తించడం వల్ల డయాలసిస్ వరకు వెళ్ళనవసరం లేదన్నారు. ముఖ్యంగా డయాబెటిక్, బిపిని నియంత్రించకపోవడం, జంక్ ఫుడ్స్ తీసుకోవడం వలన కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. వీటి నుండి బయటపడాలంటే అవగాహన ప్రధాన మార్గం అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – యలమంచిలి రూరల్: పట్టణంలో రవీంద్ర భారతి పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయినీలకు ప్రిన్సిపాల్ ఎమ్.సత్యకళావతి మహిళా సాధికారత, మహిళల ఔన్నత్యాన్ని గూర్చి వివరించారు. అనంతరం ఆట, పాటలతో ఆనందంగా వేడుకలు ముగించారు.

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం గ్రామంలో హెూలీ స్పిరిట్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ

మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అరుకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళ కూడా తమ యొక్క కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా పాలుపంచుకొని తన శక్తి మేరకు కృషి చేయాలని అలాగే ప్రభుత్వంలో మహిళలకు ముఖ్యమంత్రి పెద్దపీటవేస్తూ మహిళలంతా అభివృద్ధి చెందేలా తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ శెట్టి నేలవేణి, సీనియర్ నాయకులు గంగాధర్ స్వామి, స్థానిక సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి, స్థానిక ఎంపిటిసి కో ఆప్షన్స్ సభ్యులు మదీనా, పంచాయతీ వార్డు మెంబర్‌లు, కాశీపట్నం కన్వీనర్ కన్నమ్మ, కొత్తూరు కన్వీనర్ గంగులు, రేవతి పాల్గొన్నారు.

వైభవంగా వేపగుంట ముత్యమాంబ పండగ

విశాలాంధ్ర – పెందుర్తి: జీవీఎంసీ 94వ వార్డు, వేపగుంట ప్రాంతప్రజల ఆరా ధ్యదేవత శ్రీ ముత్య మాంబ అమ్మవారి పండుగ గురువారం అంగరంగవైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి విశేష పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్తా నాయుడు, బల్ల రాంబాబు, గంట్ల దేవుడు, సూరిశెట్టి సూరిబాబు, తలాసరి కనకరాజు, హరి,గంట్ల అప్పారావు, కార్పొరేటరుతో పాటు చిప్పల చందు,కంచిబోయిన సంతోష్,బొడ్డు దేముడుబాబు,తదితరులు పాల్గొన్నారు.

సరిగమప ఛాంపియన్‌షిప్ ఎ.ఆర్.రెహమాన్ స్పెషల్ ఎపిసోడ్

విశాలాంధ్ర – విశాఖ సిటీ: సంగీత ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న షో జీ తెలుగు స రి గ మ ప ఛాంపియన్షిప్‌లో రానున్న ఆదివారం ప్రముఖ సంగీత దర్శకులు ఏఆర్ రెహమాన్ ప్రత్యేక ఎపిసోడ్ ప్రసారం కానుందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ స్వరపరిచిన పాటలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు. ప్రముఖ వేణుగాన విద్వాంసుడు నవీన్ స్పెషల్ ఎపిసోడ్ ఆదివారం మార్చి 12వ తేదీ రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందన్నారు. ఎవర్గ్రీన్ హిట్ ముఖాబులా పాటతో ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్, మెంటర్ల అదిరిపోయే ఎంట్రీతో షో ప్రారంభమవుతుందని తెలిపారు.

పెట్రోలు బంకు స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర – రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామ శివారున జిసిసి ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే స్థలాన్ని గురువారం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పరిశీలించారు. తొందరలోనే బంకు నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులు మంజూరుకు అయ్యేలా చేస్తామని తెలిపారు. ఆయన వెంట జిసిసి డిఎం పార్వతీసం, తహశీల్దార్ సుబ్రహ్మణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

సీతం రాజు సుధాకర్ గెలుపు.. పట్టబద్రుల అభివృద్ధికి మలుపు
వైకాపా అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సుధాకర్

విశాలాంధ్ర – చింతపల్లి:- పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే వైకాపా అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్, ఏఎంసి మాజీ చైర్ పర్సన్ జల్లి హోలియా రాణి దంపతులు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ వైకాపా అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఏఈ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.